

## సింధుకు షాకిచ్చిన ఉన్నతి.. క్వార్టర్స్‌కు సాత్విక్ జోడీ

భారత బ్యాడ్మింటన్ యువ సంచలనం ఉన్నతి హుడా తన కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శనను నమోదుచేసింది. చైనా ఓపెన్‌లో 17 ఏండ్ల ఈ అమ్మాయి.. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత, స్టార్ షట్లర్ పీవీ సింధుకు షాకిచ్చింది. మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో ఉన్నతి.. 21-16, 19-21, 21-13తో తన (35) కంటే మెరుగైన ర్యాంకు కలిగిన సింధు (15)ను ఓడించి క్వార్టర్స్ చేరింది. ఇక ఈ విజయంతో ఉన్నతి.. చైనా ఓపెన్‌లో క్వార్టర్స్ చేరిన అత్యంత పిన్న వయస్కురాలిగా రికార్డులకెక్కింది. పురుషుల డబుల్స్ విషయానికొస్తే సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ద్వయం 21-19, 21-19తో మౌలానా-కర్నండో (ఇండోనేషియా)ను ఓడించి క్వార్టర్స్ చేరారు. పురుషుల సింగిల్స్‌లో హెచ్ఎస్ ప్రణయ్.. 21-18, 15-21, 8-21తో ఆరో సీడ్ చైనీస్ తైపీ షట్లర్ చౌ టైన్ చెన్ చేతిలో పోరాడి ఓడాడు.


నిజామాబాద్
శుక్రవారం
25.07.2025

సంపుటి : 15 సంచిక: 313
పేజీలు: 8 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్

# చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక




## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఉద్యానవన శాఖ అదనపు డైరెక్టర్

**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** ఉద్యానవన శాఖ అదనపు డైరె క్టర్ సరోజినీ దేవి బుధవారం జిల్లాకు విచ్చే శారు. ముందుగా ఆమె కలెక్టర్ ఆశిష్ సం గ్వాన న్ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనం తరం కలెక్టరేట్లోని ఉద్యాన వన శాఖ కార్యాల యంలో జిల్లా అధికారులతో సమావేశమ య్యారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగుపై సమీ క్షించారు. సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, నేషనల్ మిషన్ ఫర్ ఎడిబుల్ ఆయిల్స్, డ్రిప్ ఇరిగేషన్ పథకాల అమలు ఏవిధంగా ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గుచూపేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

# 29న మెదక్ జిల్లా పర్యటనకు రాష్ట్ర సమాచార కమిషనర్ బృందం




**చట్టం మెదక్ ప్రతినిధి :** సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టం గురించి పౌర సమాచార అధికారులు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రిసోర్స్ పర్సన్ యూసఫ్ అలీ ఆధ్వర్యంలో పౌర సమాచార అధికారులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ ప్రజావాణి హాలులో జరిగిన సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29 072025న రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ మరియు రాష్ట్ర సమాచార కమిషనర్లు, తెలంగాణ సమాచార కమిషన్, హైదరాబాద్ నుండి మెదక్ వరకు పర్యటన కార్యక్రమం. ఉంటుందన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఒక పిఐఓ ఉంటారని. అతను లేదా ఆమె ప్రజల సమాచార అభ్యర్థనలను స్వీకరించి, వాటికి సమాధానం ఇస్తారని తెలిపారు. సమాచార హక్కు చట్టం చట్టం గురించి పౌర సమాచార అధికారులు మరింత అవగాహన కలిగి ఉండాలని "దరఖాస్తుదారులకు సమాచారం అందించడం సంబంధిత అధికారుల బాధ్యత" అని ఆయన అన్నారు.నిబంధనలకు లోబడి పౌరులకు సమాచారం అందించడంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు. సదస్సులో, అధికారులు చట్టం యొక్క వివిధ అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని ముఖ్యంగా పౌరుల నుండి అభ్యర్థనలను స్వీకరించడం, సమాచారాన్ని అందించడం, మరియు అప్పీళ్లను నిర్వహించడం వంటి విషయాలపై. స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలో RTI ప్రక్రియ సజావుగా జరిగేలా చూసుకోవాలి. సమాచార అభ్యర్థనలను సకాలంలో అందించడానికి, ప్రజలకు అవసరమైన సమాచారం సులభంగా అందించడానికి, ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో ఆర్టిఐ పెండింగ్ దరఖాస్తులపై వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, అదనపు ఎస్పీ మహేందర్, సమాచార హక్కు చట్టం రిసోర్స్ పర్సన్ యూసఫ్ అలీ, ఆర్డీవోలు నర్సాపూర్ మహిపాల్ రెడ్డి తూప్రాన్ జై చంద్రారెడ్డి, మెదక్ రమాదేవి పౌర సమాచార అధికారులు, పోలీస్ యంత్రాంగం పాల్గొన్నారు.

## ప్రభుత్వానికిప్రజలకు పాత్రికేయులే వారధి



**చట్టం, కుత్బుల్లాపూర్:** ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేయడానికి జర్నలిజం వారధి అని, రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక అన్నారు. గురువారం నాంపల్లి మీడియా అకాడమీలో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టుల ప్రయోజనం కోసం అవసరమైన సౌకర్యాలను అందించడంలో మీడియా అకాడమీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, అకాడమీకి అన్ని విధాలుగా మద్దతు ఇస్తామని ఆమె అన్నారు. పాత రోజుల్లో వార్తలను అందించే పద్ధతి చాలా కష్టంగా ఉండేదని, కానీ ఇప్పుడు వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా వార్తల సమాచారం అందరికీ సెకన్లలో చేరుతుందని ఆమె అన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల మధ్య జరిగే ప్రతి విషయాన్ని ప్రజలకు అందించడంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైనదని ఆమె అన్నారు. ఈ సమాజంలో ఏమి జరిగిందో ప్రజలకు నిజచిగా నిక్కచ్చితంగా, నిజాయితీగా తెలియజేయాలని, మీరు అందించే సమాచారం ఆధారంగానే ప్రజలు విషయాలు తెలుసుకుంటారని ఆమె అన్నారు. అకాడమీ ద్వారా మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు పెన్షన్ అందించడం, వారికి సహాయం చేయడం వల్ల చాలా మంది పిల్లల చదువుకు గొప్ప ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుందని, వారికి సంబంధించిన బీమా పథకంలో ఉన్న లోపాలను సరిదిద్ది సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. విధుల్లో ఉండి ప్రమాదాల్లో గాయపడి పని చేయలేని వారికి ఆర్థిక సహాయం అందిస్తామని, ప్రభుత్వం అనేక ఇతర సంక్షేమ పథకాలను అందిస్తుందని, ప్రభుత్వం తన శాఖ ద్వారా జర్నలిస్టులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తుందని ఆమె అన్నారు. అనంతరం పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. ఈ సమావేశాన్ని నిర్వహించిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల ప్రమాదాలకు గురై పని చేయలేని 180 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. అదేవిధంగా, మరణించిన వారి కుటుంబ సభ్యులకు అకాడమీ రూ. 3 వేల పెన్షన్ అందిస్తుందని చెప్పారు. వారి పిల్లల ఎల్‌కేజీ నుండి 10వ తరగతి వరకు చదువుకు అవసరమైన ఫీజులను అకాడమీ చెల్లిస్తుందని ఆయన అన్నారు. ఈ అకాడమీ ద్వారా ఎడిటర్లు, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణ తరగతులు, సెమినార్లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు, 4 జిల్లాల్లో శిక్షణ తరగతులు , సెమినార్ లు నిర్వహించామని అన్నారు. నిర్వహిస్తున్నారు. మరో మూడు రోజుల్లో, నైపుణ్యం కలిగిన జర్నలిస్టులకు శిక్షణ ఇవ్వడానికి మరికొన్ని జిల్లాల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ రోజు ప్రసంగాలలో దిశ ఎడిటర్ మార్కండేయ వార్తలు, కథనాలపై సంక్షిప్త ప్రజెంటేషన్లు ఇచ్చారు. సీనియర్ జర్నలిస్ట్ గోవింద రెడ్డి క్రైమ్ న్యూస్ పై, మరియు 99 టీవీ చీఫ్ ఎడిటర్ భావనారాయణ శిక్షణా తరగతులలో డిజిటల్ మీడియాపై ప్రసంగించారు. సమావేశంలో రంగారెడ్డి జిల్లా డీఆర్డీఏ పీడీ శ్రీలత పాల్గొని డీఆర్డీఏ విధానాలను, సెర్ప్ ద్వారా మహిళలకు అందించే వడ్డీ లేని రుణాలను వివరించారు. అనంతరం శిక్షణ పొందిన జర్నలిస్టులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, రంగారెడ్డి జిల్లా ప్రజా సంబంధాల అధికారి పి.సి. వెంకటేశం, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కె. శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎం.డి. సలీంపాషా, కార్యదర్శి ఎం. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### తల్లిదండ్రుల ఆశీర్వాదం
## తీసుకున్న కేటీఆర్

**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** తన జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తన తల్లిదండ్రులు కేసీఆర్, శోభ ఆశీర్వాదం తీసుకున్నారు. తన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి వెళ్లి కేసీఆర్ ను కేటీఆర్ కలిశారు.మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ భవన్ లో ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య కేటీఆర్ కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలంగాణ భవను తరలివచ్చి ఆయనకు బర్తడే విషెస్ తెలిపారు. వారందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తనను అభిమానించే వారి ప్రేమ, ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని చెప్పారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, ప్రశాంత్రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు.





### గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా
## తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**చట్టం, హనుమకొండ ప్రతినిధి :** హాస్టల్ విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం ఆరెపల్లిలోని గిరిజన ఆశ్రమ గురుకుల బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. తరగతులు సందర్శన సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడగా తమకు మరికొన్ని పాఠ్య పుస్తకాలు రావాల్సి ఉందని విద్యార్థులు చెప్పడంతో వెంటనే పాఠ్య పుస్తకాలు అందించాలని ఎంఈవో ను ఆదేశించారు. మెనూ ఎలా ఉంటుందని విద్యార్థులను కలెక్టర్ అడిగారు. స్టోర్ రూంలో ఉన్న నిత్యావసరాలను తనిఖీ చేశారు. పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. భోజనశాలలో విద్యార్థులకు వండిన అన్నం, కూరలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ స్టోర్ రూమ్ లో సరిపోను నిత్యావసరాలను అందుబాటులో ఉంచాలన్నారు. కూరగాయలను ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని, విద్యార్థులకు అందించే భోజన పదార్థాలు తాజాగా, వేడిగా, రుచికరంగా ఉండాలని వార్డెన్ ను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని ఏఎన్ఎం ను ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమకళ, దామెర ఎంపీడీవో కల్పన, ఏటిడివో రూపాదేవి, ఏవో నాగసాగర్, ప్రధానోపాధ్యాయుడు సురేందర్ రెడ్డి, వార్డెన్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరస్పర సహకారంతోనే సమస్యలకు పరిష్కారం

**చట్టం, సికింద్రాబాద్:** హైడ్రా జీహెచ్ ఎంసీ పరస్పర సహకారంతో పని చేస్తే వర్షాకాలం ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడగలమని హైడ్రా జీహెచ్ ఎంసీ కమిషనర్లు ఏవీ రంగనాథ్ , కర్ణన్ అభిప్రాయ పడ్డారు. సంబంధిత అధికారులు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో క్షేత్ర స్థాయిలో ఎదురౌతున్న సమస్యలు.. వాటి పరిష్కారంలో ఇబ్బందులపై ఇరువురు కమిషనర్లు గురువారం జీహెచ్ ఎంసీ కార్యాలయంలో చర్చించారు. ఇరు శాఖల అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. నాలా నెట్ వర్కుపైన క్షుణ్ణమైన అవగాహన ఉన్న జీహెచ్ ఎంసీ ఏఈలు, డీఈలు.. ఫీల్డ్ మీద పనిచేస్తున్న హైడ్రా మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్ లు, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సు బృందాలకు సహకారం అందించాలని ఇరువురు కమిషనర్లు సూచించారు. హైడ్రా జీహెచ్ ఎంసీ వేర్వేరు కాదని.. రెండు విభాగాల లక్ష్యం ప్రజలకు ఇబ్బంది లేని మెరుగైన జీవనాన్ని అందించడమే అనేది గ్రహించాలని ఇరు శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వర్షం పడినప్పుడు రహదారులను, నివాస ప్రాంతాలను వరద ముంచెత్తకుండా.. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా




తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇరు శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. జలమండలి సహకారం కూడా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**పనుల పర్యవేక్షణలో పరస్పర సహకారం**

ఆర్‌యూబీల వద్ద డీ వాటరింగ్ పంపుల నిర్వహణ, క్యాచ్‌పిట్స్ క్లీనింగ్, క్యాచ్‌పిట్స్ మధ్యన ఉన్న పైపులలో సిల్ట్ తొలగించడం, నాలా భద్రత, నాలాల క్లీనింగ్, సిల్ట్‌ను తరలించడం, మాన్సూన్ సమయంలో డీసిల్టింగ్ చేయడం, వర్షంలో కొట్టుకొచ్చిన చెత్తను తరలించడం, నాలాల్లో తీసిన సిల్ట్ ను ఎక్కడకు తరలించాలి.. వార్డు కార్యాలయంలో ఎంఈటీలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు తదితర అంశాలపై ఈ సమా వేశంలో చర్చించారు. జీహెచ్ ఎంసీ జేసీ, డీసీ స్థాయి నుంచి డీఈలు, ఏఈలు పూర్తి సహకారం హైడ్రాకు అందజేయాలని ఇరువురు కమిషనర్లు నిర్ణయించారు. జీహెచ్ ఎంసీ పరిధిలో 141 వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత ఇరు శాఖలపై ఉందని అభిప్రాయ పడ్డారు. రోడ్డు అండర్ బ్రిడ్జిలు, అండర్ పాస్‌ల వద్ద నీరు నిలవకుండా చూడాలని నిర్ణయించారు.

**జీవన ప్రమాణాలు పెంచాలి**

ఐటీ కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతోంది.. ఇలాంటి తరుణంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీ పెంచడానికి అందరూ కృషి చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు.

## జీహెచ్‌ఎంసీని సందర్శించిన జైపూర్ అభివృద్ధి సంస్థ అధికారుల బృంధం

- **జీహెచ్‌ఎంసీ టిడిఆర్, బిల్డ్ నౌ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్**
- **జీహెచ్‌ఎంసీ టిడిఆర్, బిల్డ్ నౌ విధానాలపై ప్రశంశలు**



**చట్టం, సికింద్రాబాద్:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అమలు చేస్తున్న టిడిఆర్, బిల్డ్ నౌ విధానాలపై అధ్యయనంచేసేందుకు జైపూర్ అభివృద్ధి సంస్థ అధికారుల బృంధం జీహెచ్‌ఎంసీని సందర్శించింది. గురువారం జైపూర్ అభివృద్ధి సంస్థ కమిషనర్ ఆనంది నేతృత్వంలోని ప్రణాళిక డైరెక్టర్ ప్రీతి గుప్తా, ఐటీ సలహాదారు ఆర్.కె. శర్మ, అసిస్టెంట్ టౌన్ ప్లానర్ రుషికేష్ కొల్టే, ఐటీ డిప్యూటీ డైరెక్టర్ పంకజ్ శర్మ లతో కూడిన ప్రతినిధుల బృందం ట్రాన్స్ ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) పాలసీ, బిల్డ్ నౌ అనే ఏకీకృత భవన లేఅవుట్ అనుమతి వ్యవస్థల అధ్యయనం కోసం జీహెచ్‌ఎంసీని సందర్శించి అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ 2017 లో ప్రవేశపెట్టిన నూతన టిడిఆర్ పాలసీ ముఖ్యాంశాలు, పాలసీ ప్రయోజనాలు, భవన, లేఅవుట్ అనుమతుల కోసం ఉద్దేశించిన 'బిల్డ్ నౌ' అనే సింగిల్‌విండో మ్ గురించి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బృంద సభ్యులకు వివరించారు.ఈ విధానాల ద్వారా జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు భూ సేకరణ సులభతరం చేయడంతో పాటు పౌర సేవలలో పారదర్శకత, సమర్థత, బాధ్యతను పెంచడం జరిగిందని కమిషనర్ బృందానికి వివరించారు. అనుమతి ప్రక్రియ సమయాన్ని తగ్గించి, నిబంధనల అమలును పక్కగా అమలుకు వీలు కలిగిందని కమిషనర్ తెలిపారు. జీహెచ్‌ఎంసీ అమలు చేస్తున్న ఈ విధానాలను బలోపేతం చేసేందుకు, ప్రజలకు చేరువ చేసేందుకు ఇలాంటి వ్యవస్థలను అక్కడ అమలు చేసేందుకు కృషి చేస్తామని బృంధానికి నాయకత్వం వహిస్తున్న జైపూర్ అభివృద్ధి సంస్థ కమిషనర్ ఆనంది అన్నారు. జైపూర్ ప్రతినిధులలో భేటీ అయిన వారిలో కమిషనర్ కర్ణన్తో పాటు జీహెచ్‌ఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ రావు, అదనపు సి సి పి లు గంగాధర్ , ప్రదీప్ కుమార్, ప్రతినిధుల అధ్యయన టూర్ సమన్వయ కర్త లు రాజ్ కుమార్ , విల్సన్ , టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నారు.

## క్రైమ్ రేటు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలి..




**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** రాత్రి సమయాల్లో బీట్ పద్ధతిని సక్రమంగా నిర్వర్తిస్తూ నేరాలను అరికట్టాలని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. మాచారెడ్డి పోలీస్ స్టేషన్ను గురువారం ఆయన తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు, సిబ్బంది బ్యారక్ పరిశీలించి శుభ్రత పాటించాలని సూచించారు. మొదట రోల్ కాల్‌ను పరిశీలించి, హాజరైన, గైర్హాజరైన సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. మానవ వనరుల పూర్తిస్థాయి వినియోగం, రోల్ కాల్ ప్రాముఖ్యతను వివరిస్తూ ఇది సిబ్బందిలో నిబద్ధతను, క్రమశిక్షణను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క పోలీసుకు క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ప్రతి పోలీసుకు శుభ్రమైన యూనిఫామ్, నీట్ షేవింగ్ అందాన్ని తీసుకొస్తాయని, వాటిని కచ్చితంగా పాటించాలని సూచించారు.

**పదోన్నతి పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్కు అభినందన....**

ఏఆర్ విభాగానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ సాయిలు ఇటీవల పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆయనను అభినందించి పదోన్నతి చిహ్నాలను స్వయంగా అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. పదోన్నతులు ఉద్యోగ బాధ్యతను పెంచడమే కాకుండా కొత్త ఉత్సాహాన్ని నింపుతాయన్నారు. ప్రజలకు నిజాయితీగా, నిబద్ధతతో సేవలందించే పోలీస్ సిబ్బందికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని తెలిపారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా గూడెపు మొగిలయ్య



**చట్టం కమలాపూర్ :** కమలాపూర్ మండలం, వంగపల్లి గ్రామానికి చెందిన గూడెపు మొగిలయ్య ని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గొర్రె మహేందర్ గారు ఉత్తర్వులు జారీ చేసినారు. విద్యాధికుడిగా, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం క్రియాశీలకంగా పనిచేస్తున్న గూడెపు మొగిలయ్య కి సముచిత స్థానం దక్కిందని పలువురు అభినందించారు. తనపై నమ్మకంతో ఈ పదవిని ఇప్పించిన హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు కి రుణపడి ఉంటానని గూడెపు మొగిలయ్య తెలుపుచూ ప్రణవ్ బాబు మరియు గొర్రె మహేందర్ గార్ల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ కి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్ కి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గూడెపు సారంగపాణి కి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి, విష్ణుదాసు, వంశీధర్ రావు, డాక్టర్ మౌటం కుమారస్వామి' లకు, మాజీ ఎంపీపీలు తడుక శ్రీకాంత్ మాట్ల రమేష్‌లకు, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పుల్లూరి శ్రీనివాసరావు, బొల్లం రాజిరెడ్డి, చెరిపెల్లి రామచంద్రం లకు వ్యవసాయ మార్కెట్ పాలక వర్గానికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, యువజన కాంగ్రెస్ నాయకులకు, గూడెపు మొగిలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా మొక్కల పంపిణీ



**చట్టం నసురుల్లాబాద్ :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కే తారక రామారావు జన్మదిన వేడుకల సందర్భంగా కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంగణంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులకు మొక్కలను పంపిణీ చేసిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కే తారక రామారావు కి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు గుడిసెల నరసింహులు గౌడ్, టీ కుర్ల సాయిలు, డి సాయిలు, మంగలి సాయికుమార్, దొంతి భాస్కర్, శ్రీను, లక్ష్మణ్, సాయిలు, దత్తు, రాజు, సాయి, దేవి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, గ్రామస్థాయి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి కనువిప్పు కలిగి ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీని అమలు చేయాలి



**చట్టం రామగుండం :** గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులకు ఆర్థిక చేయూత అందజేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన, నిరుపేద కుటుంబానికి చెందిన 19 మంది ఆటో కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల హరీష్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాల వల్ల ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని, ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీని ప్రభుత్వం మరిచిపోయిందని విమర్శించారు. ప్రభుత్వం కనీసం కనువిప్పు పొందాలని, ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.తనపై కొంతమంది కుట్రలు పన్ని పదుల సంఖ్యలో అక్రమ కేసులు పెట్టారని ఆరోపించిన ఆయన... రామగుండంకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతోనే రాజకీయాల్లోకి వచ్చానని, నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.కేటీఆర్ తనకు మార్గదర్శకుడని, ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు గిఫ్ట్ ఏ స్మైల్ కింద అనేక మందికి విద్యా సహాయం అందిస్తున్నట్లు హరీష్ రెడ్డి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అయిత శివ, రమణారెడ్డి, మాజీ కో ఆప్షన్ నెంబర్ తాసిమా భాను, మాజీ కౌన్సిలర్ కృష్ణ స్వామి, బొట్లపోషం, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి జావిద్ పాషా, నడిపెల్లి స్వామి, వీహెచ్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిగిరి రాము, వంశీకృష్ణ కొండ సురేష్, మారుపాక శ్రీనివాస్, షరీఫ్ చిగురు మల్లేష్, ఎలకలపల్లి అంజయ్య, లక్కీ రాజేందర్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన కల్వర్టు




**చట్టం గంగారం:** గంగారం మండలం కోమట్లగూడెం గ్రామం దగ్గర ప్రమాదకరంగా మారిన కల్వర్టు, రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద ఉధృతి ఎక్కువగ ఉండటం వల్లన కల్వర్టు కొట్టుకుపోయే అవకాశం ఉంది కల్వర్టు ను పరిశీలించి పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు గూడూరు సిఐ సూర్య ప్రకాష్ గంగారం ఎస్సై రవికుమార్ మాజీ జెడ్పిటిసి ఈసం రమ సురేష్ సూచించారు అనంతరం వాగు పై ఇసుక బస్తాలూ వేసి మట్టి పోసరు భారీ వర్షాల కారణంగా వరద పెరగడంతో వాగులో ఎవ్వరు కూడా చాపలు పట్టడానికి గాని వరద పెరిగినపుడు దాటడం గాని చేయవద్దని అనవసర ప్రయత్నాలు చేసి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హెచ్చరించారు

## విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



**చట్టం రామగుండం :** కళ్యాణ్ నగర్ శ్రీ ఆపిల్ కిడ్స్ పాఠశాలలో గురువారం నిర్వహించిన విద్యార్థుల క్యాబినెట్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిధిగా మండల విద్యాధికారి జింక మల్లేశం హజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఎంఈఓ కు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థులకు లీడర్షిప్ బ్యాడ్జీలు అందజేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని రానున్న కాలంలో విద్యార్థుల చేతులలో దేశ భవిష్యత్తు ఉందని అన్నారు. ఉపాధ్యాయులు బోధించిన విద్యను విద్యార్థులు అలవర్చుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సమాజాన్ని సన్మార్గంలో తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు. అనంతరం విద్యార్థులను తల్లిదండ్రులను ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు, జెండాలను అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గాలి సునీత, ఇంచార్జ్ అరుణ , వైస్ ప్రిన్సిపల్ ఫర్హానా, సుస్మిత, పి ఈ టి సుదేష్ పాల్గొన్నారు.


## నీటి వాటా కోసం ఉద్యమానికి సిద్ధం



**చట్టం రామగుండం :** గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు జరిగే నష్టం పై బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కరపత్రాలు అందించారు. అనంతరం బి ఆర్ ఎస్ వి రామగుండం కోఆర్డినేటర్ కొలుగూరి సాయికుమార్ (చింటు) మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఒత్తిడితో బనకచర్ల ప్రాజెక్టు కి అనుమతులు ఇచ్చే కుట్ర చేస్తుందని అన్నారు. చంద్రబాబు రేవంత్ రెడ్డిల లోపాయికారి ఒప్పందంలో భాగంగా తెలంగాణ సర్కారు కూడా ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుందని పేర్కొన్నారు. గోదావరి జలాల పరిరక్షణ కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ కే టి ఆర్

- దేశంలోనే అత్యంత ప్రతిభావంతులైన యంగ్ లీడర్ కేటీఆర్
- కేటీఆర్ జన్మదినం మా అందరికి పండగ రోజు
- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్
- రామగుండం లో కన్నుల పండగగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చట్టం రామగుండం :** దేశంలోనే అత్యంత ప్రతిభావంతులైన యంగ్ లీడర్ కేటీఆర్. వారి జన్మదినం అందరికి పండగ రోజని వారి అడుగుజాడల్లో వారు చూపిన బాటలో ముందుకు సాగుతున్నమని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదినం కన్నుల పండుగా నిర్వహించారు. కేటీఆర్ పిలుపు మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా సఫాయి కార్మికులకు చేయుత అందించారు. గాంధీ పౌండేషన్ ద్వారా కిడ్నీ వ్యాధి బాధితులకు అర్థిక సహాయం అందించారు. జయ దుర్గ దేవి ఆలయం లో పూజ కార్యక్రమం మొక్కలు నాటారు. మెడికల్ కళాశాలలో పండ్లు పంపిణితో పాటు విజయమ్మ పౌండేషన్ ఈశ్వర కృప ఆశ్రమంలో అన్న దానం చేశారు. ఈ సందర్భంగా రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ రంగం దేశంలో అగ్రగామిగా నిలిపిన ఘనత కేటీఆర్ దన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా నిలుస్తూ మళ్ళీ అధికారం వైపు అడుగులు వేస్తున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్థిల్లాలన్నారు. రాష్ట్రంలో అధికారంలో లేకున్నా అధికార పార్టీ నాయకుల నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎదురవుతున్న ఇబ్బందులను అరికట్టడానికి కేటీఆర్ అండగా నిలవడం జరుగుతుందనీ తెలిపారు. తాను ఎమ్మెల్యే గా ఉన్నకాలంలో గిఫ్ట్ ఏ స్మైల్ పేరిట రామగుండం నియోజకవర్గం లో పదుల సంఖ్యలో పేదలకు ఇండ్లను నిర్మించి అందించడం జరిగిందన్నారు. నేడు అధికారంలో లేకున్నా గిఫ్ట్ ఏ స్మైల్ పేరిట కెటిఆర్ జన్మదినం రోజున రామగుండం నియోజకవర్గంలో పేదలకు సహాయం చేయడం, అన్నదాన కార్యక్రమాలు, మొక్కలను నాటడం లాంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వెల్లడించారు. కేటీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకుంటూ, రానున్న రోజుల్లో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి మాజీ కార్పొరేటర్లు, నాయకులు కల్వచర్ల కృష్ణవేణి, బాదే అంజలి, జనగామ కవిత సరోజినీ, పాముకుంట్ల భాస్కర్, గోపు ఐలయ్య యాదవ్, మెతుకు దేవరాజు, మారుతి, దొమ్మేటి వాసు, నీరటి శ్రీనివాస్, గుర్రం పద్మ,కనక లక్ష్మీ, ఆరే లక్ష్మి, పర్లపల్లి రవి, బొడ్డుపల్లి శ్రీనివాస్, జిట్టవేన ప్రశాంత్,నూనె కొమురయ్య, రత్నాకర్, శ్రావణ్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న జర్నలిస్ట్ కు సహాయం చేయండి

**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ మండల పరిధిలోని ఎడ్బిడ్ గ్రామానికి చెందిన గురు ప్రసాద్ రెడ్డి గతంలో పలు ఛానల్లో పనిచేసిన జర్నలిస్టుకు సాయం చేయాలని బాధిత సభ్యుడు గురు ప్రసాద్ తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో భాగంగా ఒక కాలు పూర్తిగా గాయమై ఉండటంతో ఆసుపత్రిలో చికిత్స చేయించిన పూట గడవని పరిస్థితిలో ఉన్న గురు ప్రసాద్ కుటుంబం పనులు సహాయ సహకారాలు అందించినప్పటికీ ఆసుపత్రి శాసన చికిత్స డబ్బులు కట్టడానికి లేకపోవడంతో దయ గుణం కలిగిన వారు తమ వంతు సాయం చేయాలని వారు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎలక్ట్రానిక్ మీడియా రంగంలోనికి ZEE 24 గంటలు అనే జాతీయ చానల్లో ముధోల్ తాలూకా రిపోర్టర్గా జైలు పోవడం జరిగినది. ఆనాడు అన్ని ఎలక్ట్రానిక్ ఛానల్ పేపర్లు పెద్ద మొత్తంలో ఆంధ్ర వారి పెత్తనంలో ఉండెను కేవలం రెండు మూడు ఛానల్ తెలంగాణ ఉద్యమం యొక్క ఉద్యమ స్ఫూర్తిని చూపించే ఛానల్ ఉన్నది ఉన్నట్లుగా జాతీయ ఛానల్ జి 24 గంటలు ఉద్యమంలో కీలకపాత్ర పోషించినట్లు ఛానల్ దాంట్లో పనిచేసిన దానితోపాటు స్టూడియో ఎన్ టీవీ ఛానల్ లో పనిచేస్తూ తర్వాత టీవీ 11 లో పనిచేస్తూ తర్వాత అవసరరీత్యా అక్షర న్యూస్ ఛానల్ పనిచేస్తూ ప్రస్తుతం మెగా 9టీవీ ప్రస్తుతం పని చేస్తున్నాను ఇలా ప్రతి రంగంలో పనిచేస్తూ ప్రజలకు ఉన్నది ఉన్నట్లు అవినీతికి పాల్పడకుండా పలు ఛానల్లో పని చేసినాను అని పేర్కొన్నారు. కే గురు ప్రసాద్ యాదవ్ దీంతోపాటు సమాజ సేవలో పేద ప్రజలకు విద్య వైద్యం ఉపాధి వ్యవసాయంపై పలు గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించి హెల్త్ క్యాంపులు నిర్వహించి స్కూళ్లలో కాలేజీలలో హాస్టల్లో పలు రకరకాల విద్యార్థులకు నా సహాయ సహకారాలు అందించి వారికి గురుకుల పాఠశాలలో డిగ్రీ క్యాంపస్లలో సీట్లతోపాటు ప్రభుత్వం బాలికల హాస్టల్లో సీట్లు ఇప్పించడం జరిగినది. ఎందరో మందికి ఎం జె పి స్కూల్లో కాలేజీలలో చదువుకునే వారికి బాలికలకు బాలురకు సీట్లు ఇప్పించడం పేద నిరుపేద బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని చదువుకునే దిశగా సమాజంలో చదువు యొక్క గొప్పతనం గూర్చి అంబేద్కర్ చెప్పినట్లు, పేద ప్రజలు ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలలో అవగాహన కల్పిస్తూ చదువుకునే విధంగా ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలలో గురుకుల పాఠశాలలో మా యొక్క సహాయ సహకారాలు అందించి వారికి సీట్లు ఇప్పించడం జరుగుతుంది సిడిఎఫ్ ఫౌండేషన్ చాట్లో దామోదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేనేజ్మెంట్లు తో కలిసి ఆర్పీఎఫ్ ఫౌండేషన్ కలిసి సమాజంలో సేవ చేస్తు ప్రైవేట్ ఆస్పత్రిలో ఆరోగ్యరీత్యా ఆపరేషన్లు జాయిన్ బిల్లుల విషయంలో ప్రైవేట్ డాక్టర్ తో మాట్లాడి బిల్లు తక్కువ చేసే విధంగా పనిచేస్తున్నా యువకులకు పలు రంగాలలో చదువుకొని ఉద్యోగ అవకాశాల కొరకు అవగాహన కల్పించి పలు రకాల సేవలను ఉపయోగిస్తున్నాం అదేవిధంగా వ్యవసాయంలో రైతే రాజు ఎన్ని కోట్లు ఉన్నప్పటికీ ఎంత బంగారం ఉన్నప్పటికీ తినడానికి మనిషి బతకటానికి ఆహారం అవసరం కావున రైతుకు పలు కార్యక్రమాల ద్వారా అవగాహన సదస్సులు పెట్టి కీమిసంహారక మందులు వాడకుండా ఆహార అందించే విధంగా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నాము ఇలా ఎన్నో కార్యక్రమాలు ఎక్కువ డబ్బులు ఖర్చు చేయకుండా ఆలోచన విధానంతో విద్య వైద్యం ఉపాధి కార్మిక రంగాలలో అవసరాలను గుర్తించి ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నాం రాబోయే రోజులలో చాట్ల దామోదర్ ఫౌండేషన్ ద్వారా వారితో కలిసి ఆర్పీఎఫ్ ఫౌండేషన్ కలిసి 10 రకాల సేవలను ప్రజలకు ఉచితంగా అందించడం జరుగుతుంది.



## బీసీ వ్యతిరేక వైఖరి విడనాడకుంటే బిజెపికి గుణపాఠం తప్పదు



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** బీసీ వ్యతిరేక వైఖరి విడనాడకుంటే బిజెపికి తగిన గుణపాఠం తప్పదని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో హెచ్చరించారు. బీసీలకు విద్య, ఉద్యోగ రంగాలలో మరియు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఉబయసభలలో బిల్లులు ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపిస్తే పార్లమెంట్లో ఆమోదించి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చకుండా కాలయాపన చేయడమంటే బీసీలకు ద్రోహం చేయడమేనన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బీసీల రిజర్వేషన్లపై చేసిన వ్యాఖ్యలు ఉపసహరించుకోకుంటే బీసీల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్నారు. రాష్ట్రంలోని ఇద్దరూ బిజెపి కేంద్ర మంత్రులు, రాజ్యసభ సభ్యులు, లోకసభ సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించరా అని ప్రశ్నించారు. శాసనసభలో మద్దతు తెలిపి బిల్లును ఆమోదించి ఇప్పుడు బీసీ వ్యతిరేక వైఖరి అవలంబించడం విడ్డూరంగా ఉందన్నారు. రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరపడం ఎలాసాధ్యమవుతుందన్నారు. అన్ని రాజకీయ పార్టీల, బీసీ సంఘాల ప్రతినిధులతో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చే విధంగా ముఖ్యమంత్రి ఎందుకు కృషి చేయడం లేదని ప్రశ్నించారు. బీసీల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరించే రాజకీయ పార్టీలు బీసీ ద్రోహులుగా మిగిలిపోతారని, అలాంటి రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. బీసీ లందరూ రాజకీయాలకతీతంగా ఏకతాటిపై నిలబడి స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే వరకు ఐక్యంగా పోరాడాలని వెంకట్రాములు ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ప్రేమ పేరుతో వేధింపులు... పిలిచి హత్య చేసిన ఘటన

**చట్టం శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం మగ్దుంపూర్ శివారులో హత్యకు గురైన కేసును తూప్రాన్ పోలీసులు ఛేదించారు. హైదరాబాద్ బోరబండకు చెందిన మహమ్మద్ సబిల్ (21) అనే యువకుడు తన యజమాని మైనర్ కూతురిని ప్రేమ పేరుతో కిడ్నాప్ చేసి 15 రోజుల పాటు నగ్న పంపినట్టు తెలుస్తోంది. తర్వాత యువతిని తిరిగి ఇంటికి తీసుకొచ్చినప్పటికీ, ఆమెకు సంబంధించిన ఫోటోలు తన ఫోన్లో పెట్టుకొని ఆమె బంధువులను బెదిరిస్తూ వచ్చినట్లు సమాచారం. ఈ వేధింపులు తాళలేక యువతి పెద్దనాన్న కొడుకు సయ్యద్ అప్సర్, అతని స్నేహితుడు సారోళ్ల సంతోష్‌తో కలిసి ప్లాన్ రూపొందించారు. జూలై 21న సబిల్‌కు ఫోన్ చేసి తులసినగర్ న్యూ బ్రిడ్జి వద్దకు రావాలని చెప్పి, అక్కడికి వచ్చిన అతన్ని మారుతి స్విఫ్ట్ కారు (TS05 EK 5466)లో ఎక్కించుకుని మగ్దుంపూర్ శివారులకు తీసుకెళ్లారు. అక్కడ యువతి ఫోటోలు డిలీట్ చేయాలని కోరగా, సబిల్ నిరాకరించడంతో అప్సర్ అతన్ని కిందికి దించి ఫోన్ తీసుకొని గొంతు పిసికి, సంతోష్ బలంగా కొట్టి బండరాయితో హత్య చేశాడు. జూలై 22న గుర్తు తెలియని శవం ఉన్నదని సమాచారం రావడంతో పోలీసులు తనిఖీలు ప్రారంభించారు. మృతుడి ఫోటోలను సోషల్ మీడియా ద్వారా ఇతర స్టేషన్లకు పంపగా, కుటుంబ సభ్యులు గుర్తించారు. కేసు దర్యాప్తులో అప్సర్, సంతోష్ హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. పోలీసులు వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. హత్యకు ఉపయోగించిన కారు, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. దర్యాప్తులో తూప్రాన్ సీఐ రంగకృష్ణ, శివ్వంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి తదితర పోలీసులు పాల్గొన్నారు.




## లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు రాజీనామా



**చట్టం రామగుండం :** రామగుండం లో గత ఐదు రోజులుగా జరుగుతున్న పరిణామాల వల్ల మనస్థాపానికి గురై అధ్యక్షులు కుందూరు శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయడం జరిగింది.. సంఘ సభ్యుల కోరిక మేరకు కుందూరు శ్రీనివాస్ రెడ్డి ని తిరిగి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

## వైద్యారోగ్యశాఖలో పదోన్నతుల జాతర

**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** తాజాగా 309 మందికి ప్రొఫెసర్లుగా పదోన్నతి ద్యారోగ్య శాఖలో పదోన్నతుల జాతర సాగుతోంది. వైద్య కళాశా లలు, టీచింగ్ ఆస్పత్రుల్లో పెద్దఎత్తున పదోన్న తులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్ప టికే 44 మంది ప్రొఫెసర్లకు అదనపు మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లుగా పదోన్నతి కల్పిస్తూ పోస్టింగ్లు కూడా ఇచ్చింది. తాజాగా మధ వారం 309 మంది అసోసియేటెడ్ ప్రొఫెసర్లకు ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వు లు జారీ చేసింది. 33 స్పెషాలిటీ విభాగాల్లో వీరికి పదోన్నతులు ఇవ్వడంతోపాటు పోస్టిం గ్లలు కూడా ఇచ్చింది.

**త్వరలో అసోసియేట్ ప్రొఫెసర్లుగా**

అసోసియేట్ ప్రొఫెసర్లను ప్రొఫెసర్లుగా నియ మిస్తూ పోస్టింగ్లు ఇచ్చిన నేపథ్యంలో ప్రస్తు తం అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పని చేస్తున్న వారి లో అర్హులైన వారిని అసోసియేట్ ప్రొఫెసర్లుగా నియమించేందుకు ఆరోగ్యశాఖ సన్నాహాలు చేస్తోంది. వీరికి పదోన్నతి ఇచ్చే ముందు కొత్తగా అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం జర పాలని నిర్ణయించింది. ఇటీవల 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు నోటిఫికేషన్ ఇచ్చింది. దీనికి సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ఆర్థికశాఖ మరో 714 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఆమోదం తెలపడంతో త్వరలో నోటిఫికేషన్ ఇచ్చే పనిలో వైద్యారోగ్య శాఖ ఉంది. అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామ కంతోపాటు ఉన్న వారిని సీనియారిటీ ప్రకారం అసోసియేటెడ్ ప్రొఫెసర్లుగా నియ మించాలని నిర్ణయించారు.

## సుందిళ్ళ గ్రామం సింగరేణి మైనింగ్ లీజు భూముల ఎక్స్ గ్రేషియా



**చట్టం రామగుండం :** అర్జీ 1 ఏరియా జిఎం కార్యాలయం నందు సుందిళ్ళ గ్రామం యందు సింగరేణి మైనింగ్ లీజు భూములకు సంబందించిన ఎక్స్ గ్రేషియా పైకమును చెక్కుల ద్వారా రైతులకు చెల్లించటం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఈడిసి చైర్మెన్/ అర్జీ . 1 ఏరియా జిఎం డి. లలిత్ కుమార్, ఈడిసి కమిటి అధికారుల సమక్షంలో సుందిళ్ళ గ్రామా రైతులకు చెక్కులను అందించటం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... సింగరేణి ఉపరితల గని (జిడికే సిఎం) పరిదిలోని సింగరేణి మైనింగ్ లీజు భూముల యందు సుందిళ్ళ గ్రామా రైతులు సింగరేణి భూమిని తాత్కాలికంగా కొంత కాలం జీవనోపాధి కొరకు ఉపయోగించుకున్నాను. ఇప్పుడు ఆ భూమి యందు సింగరేణి ఉపరితల గని పనులు చేపడుతున్న సందర్భంగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కోయ శ్రీహర్ష జిల్లా కలెక్టర్, పెద్దపల్లి సింగరేణి సి అండ్ ఎం.డి , డైరెక్టర్ (పా) అదేశానుసారం, రెవెన్యు అధికారుల సహకారంతో సింగరేణి యాజమాన్యం ఎక్స్ గ్రేషియా రూ.6,50,000/ ఎకారానికి చొప్పున 16.04 ఎకారాలకు గాను 7 చెక్కులను అందజేయటమైనది. ఎక్స్ గ్రేషియా పైకము చెల్లింపు అపబడలేదని సింగరేణికి అందిన అప్లికేషన్ లను పరిశీలించి అర్హులకు ఎక్స్ గ్రేషియా చెల్లించు ప్రక్రియ కొనసాగబడుతుందని జిఎం తెలిపారు. ఇది గ్రామ ప్రజలు గమనించ గలరు. ఈ కార్యక్రమంలో ఈ.డి.సి కమిటి అధికారులు ఎస్.ఓ.టు జిఎం ఆంజనేయ ప్రసాద్, ప్రాజెక్ట్ అధికారి డి.రమేష్, డిజీ.ఎం సర్వే జి.ఎల్. రాజు, డిజీ.ఎం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి, ఎస్టేట్ అధికారి సాంబశివరావు, లా ఆఫీసర్ అఫ్రిన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ అడ్మిషన్ల కు చివరి అవకాశం



**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో 2025 26 విద్యాసంవత్సరానికి దోస్తు ద్వారా అడ్మిషన్ల ప్రక్రియలో ఇది చివరి అవకాశం అని కళాశాల ప్రిన్సిపాల్ కె.అశోక్ తెలిపారు. ఈనెల 25 వ తేదీ నుండి 31 తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విద్యార్థుల కు సూచించారు.తమ కళాశాల దోస్త్ కోడ్ 5011 అని, అప్లై చేయునప్పుడు తమ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు, మరిన్ని వివరాలకై దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్. జి. వెంకటేశం (9492795524) గారిని సంప్రదించగలరు అని అన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి...చెల్లని చెక్కు




**చట్టం, కమలాపూర్:** పీసీసీ ఉపాధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి హుజూరాబాద్ నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కు కమలాపూర్ లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ...స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి...కాంగ్రెస్ నాయకులను వేధిస్తే...తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి స్వయంగా నియోజకవర్గానికి ఏమీచేయలేకపోయినా... కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు అందించడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. కమలాపూర్ లో ప్రజలకు కల్యాణలక్ష్మీ చెక్కులు డేట్ అయిపోయిన తర్వాత ఇచ్చాడంటే ఎంత నిర్లక్ష్యమో అర్థం చేసుకోవచ్చు, స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలుస్తామని సవాల్ చేస్తున్నా కౌశిక్ రెడ్డి...ముందు మీ పార్టీనే పరేషాన్ లో ఉంది అంది చూసుకోమని ఎద్దేవా చేశారు. అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా, నియోజకవర్గ బాధ్యులు, జిల్లా నేతలను కలుపుకుని గెలిపించడానికి కృషి చేస్తానని, చెప్పారు. నాయకులు, కార్యకర్తల పిలుపు మేరకు కమలాపూర్ లో వివిధ కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, పలు బాధిత కుటుంబాలను పరామర్శించి, ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చరణ్ పటేల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, దూడ శ్రీకాంత్, మాట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కి శుభాకాంక్షలు తెలిపిన చల్లా



**చట్టం / పరకాల :** మాజీ మంత్రివర్యులు,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పుట్టిన రోజు సందర్భంగా వారిని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు




**చట్టం భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బలుగూరి తిరుపతిరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రశ్నించే గొంతు ఏదైనా ఉందంటే అది కేటీఆర్‌నేనని, నిరంతరం పేద ప్రజల తరపున పోరాడుతున్న ఆయన ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి వెంకటరావు, మాజీ సర్పంచులు నైనకంటి ప్రభాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, గ్రామ అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్, కత్తి రాజు గౌడ్, మల్లారెడ్డి, గుడిమల్ల రమేష్, నరెడ్ల రాజు, యూత్ అధ్యక్షులు అనుముల శ్రీధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు దేవునిరి కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నేర్పాటి శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యుడు రహీం, నాయకులు మహమ్మద్ తాజుద్దీన్, రాజేందర్, ఆకినపల్లి చిరంజీవి, శ్రీనివాస్, బండ రామస్వామి, భద్రయ్య, సాంబయ్య, కేటీఆర్ సేన సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారావుపేటలో స్పెషల్ డ్రైవ్ – ఇంటింటికీ డ్రై డేపై అవగాహన



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్‌పల్లి మండలంలో డా.ఎల్లాల అంజిత్ రెడ్డి మండల వైద్యాధికారి, ఆధ్వర్యంలో రంగారావుపేట గ్రామంలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి దీని యొక్క ప్రాముఖ్యతను ఇంటింటికి వెళ్లి డాక్టర్, సిబ్బంది అవగాహన కల్పిస్తూ పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వల్ల దోమల వ్యాప్తి పెరుగుతుందని దానివల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు లాంటి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంటుందని ఇంటి పరిసరాలలో నీరు ఉండకుండా డ్రై డే నిర్వహించాలని ఇంటి పరిసరాల్లో ఉండే చిప్పలు, టైర్లు, పూల కుండీలు, నీటి తొట్టిలు, కూలర్లు మొదలైన వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకున్నట్లయితే దోమల వల్ల వచ్చే వ్యాధులు నివారించవచ్చని అన్నారు. అలాగే ఇంటింటికి వెళ్లి అసంక్రమిత వ్యాధుల (నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించనైనది, ఫీవర్ సర్వేలో జ్వరంతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ప్రియదర్శిని, పంచాయతి సెక్రటరీ కళ్యాణ్, అంగన్వాడి సుమలత, ఆశ వర్కర్ మమత పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం ఈ ప్రాంతాల్లో భారీ వర్ష సూచన



**చట్టం రామాయంపేట :** పశ్చిమమధ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతం మీదుగా ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది ... దీని ప్రభావంతో రానున్న రెండు రోజులు ఉత్తరాంధ్రలో పలు చోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు, కోస్తాంధ్రలో అక్కడక్కడ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని డిజాస్టర్ మేనేజ్మెంట్ హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తుంద పిడుగులతో కూడిన వర్షాలు నేపథ్యంలో చెట్లు, టవర్స్, పోల్స్ క్రింద, బహిరంగ ప్రదేశాల్లో నిలబడరాదు. రేపు, ఎల్లుండి శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు,కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది.. మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది..

## సినీ నటుడు రాజీవ్ కనకాలకు పోలీసుల నోటీసులు!



**చట్టం రామాయంపేట :** సినీ నటుడు రాజీవ్ కనకాలకు రాచకొండ పోలీసులు నోటీసులు ఇచ్చారు. నిర్మాత విజయ్ చౌదరికి పెద్ద అంబర్పేటలో రాజీవ్ ఓ ప్లాటు అమ్మేశారు. అయితే దానిని మరో వ్యక్తికి రూ.70 లక్షలకు విజయ్ అమ్మేయగా.. లేని ప్లాటు చూపి మోసం చేశారని బాధితులు ఫిర్యాదు చేశారు. దీంతో విజయ్పై కేసు నమోదవగా రాజీవు నోటీసులు పంపారు. గ్రామ పాలనా పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు అదనపు కలెక్టర్ సుదీర్ చట్టం వికారాబాద్ ప్రతినిధి : జిల్లాలో జరగబోయే గ్రామ పాలనా అధికారుల పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ అధికారులను ఆదేశించారు. గురువారం తన చాంబర్‌లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి, పరీక్షల ఏర్పాట్లను సమీక్షించారు. జూలై 27 ఆదివారంనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర), వికారాబాద్‌లో జిపిఓ పరీక్షలకు 83 మంది, లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్షలకు 139 మంది అభ్యర్థులు హాజరవుతారు. జిపిఓ పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్షలు రెండు విడతలుగా ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 వరకు, తదుపరి పరీక్ష మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు జరుగుతాయని తెలిపారు. అభ్యర్థులు పరీక్షకు గంట ముందు కేంద్రానికి హాజరుకావాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా, పరీక్షల నిర్వహణ సజావుగా సాగేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ నేమత్ హాలి, తహసిల్దార్ లక్ష్మి నారాయణ, దీపక్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, డీఎంహెచ్ఓ లలితా దేవి, ఇన్స్పెక్టర్ భీమ కుమార్, ఇడిఎం మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతం తో కాడేద్దు మృత్యువాత




**చట్టం మహబూబాబాద్ ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి గూడూరు మండలం గుండెంగ గ్రామ శివారు అంజనేయ తండా కు చెందిన బోడా బాలు అనే రైతుకు చెందిన కాడేద్దు బుధవారం రాత్రి సమయంలో విద్యుత్ ఘాతం తో మృతి చెందింది. బోడ బాలు వానాకాలం వ్యవసాయ పనులు, నాట్లు వేసే సమయంలో తనకున్న రెండు ఏడ్లతో గోర్రు పనులకు వెళ్లి జీవన ఉపాధిని కొనసాగించేవాడు. తనకున్న రెండేండ్లలో ఒకటి మృతి చెందడంతో రైతు బాలు జీవన ఉపాధి కోల్పోయినట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశాడు.

**అమ్మవారిని దర్శించుకున్న స్వామి గిరిజి మహారాజ్**


చట్టం, బాసర : పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో గురువారం బాసర అమ్మవారిని దర్శనానికి విచ్చేసిన స్వామి అవధేశానంద్ గిరిజీ మహారాజ్ బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి అంతకుముందు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో వారం రోజుల పాటు కొనసాగుతున్న శ్రీమద్ భాగవత కథ సప్తాహ ప్రవచన లో భాగంగా ఈరోజు బాసర సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా వీరికి ఆలయ అర్చకులు ఆడే మరదలుతో పూర్ణకుంభమేళంతో ఘనంగా స్వాగతం పలికారు. శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రోత్రియ బ్రహ్మనిష్ఠా అనంతశ్రీ విభూషిత్ స్వామి అవధేశానంద్ గిరిజీ మహారాజ్ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసినారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి సుధాకర్ రెడ్డి ఏ ఈ ఓ సుదర్శన్ గౌడ్ సూపర్డెంట్ శివరాజ్ నారాయణ పటేల్ రాజేందర్ సాయిలు ఆలయ వైదిక బృందం కార్యాలయ సిబ్బంది రాజకీయ ప్రతినిధులు బాసర గ్రామ మాజీ సర్పంచ్ పోతగంటి సతీష్ రావు భక్తులు పాల్గొన్నారు.

## సర్దార్ తండాలో పశువులకు వ్యాధి నివారణ టీకాలు



**చట్టం నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం బోర్గి సర్దార్ తండా గ్రామంలో పశువులకు గురువారం లంపీ స్కిన్ వ్యాధి నివారణ టీకాలను ఇచ్చినట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ ముస్తాక్ తెలిపారు. అదేవిధంగా పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా ఎప్పటికప్పుడు వైద్య చికిత్సలు చేస్తున్నట్లు చెప్పారు. రైతులు ముందు జాగ్రత్తగా పశువులకు అన్నిటికి టీకాలు ఇప్పించుకోవాలని అన్నారు. గుండె వాపు, జబ్బ వాపు వ్యాధులకు కూడా రైతులు తమ పశువులకు టీకాలు ఇప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర, వెటర్నరీ సిబ్బంది ఉన్నారు.

## మోస్రాలో ఘనంగా కే టీ ఆర్ జన్మదిన వేడుకలు



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్ల మోస్రా మండల్ కేంద్రంలోని ఈరోజు మోస్రా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని జై తెలంగాణ అనీ నినాదాలతో కల్వకుంట తారక రామారావు జన్మదినాలు ఘనంగా జరుపుకున్నారు. మోస్రా టౌన్ మరియు గోఫూర్, చింతకుంట గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పసుల ప్రశాంత్ రెడ్డి,మద్దెల రాములు, షేక్ అలీమ్, కొండ్లెపు గణేష్, కె విజయ్, గొల్ల గంగ ప్రసాద్, ఆరేపల్లి సాయి, నక్కల సాయిలు, జి.నరేందర్, ఖదీర్ ఖాన్, గొల్ల లక్ష్మణ్, సాకలి నారాయణ, నాగరాజ్ గౌడ్, ఎండి హర్షద్, సుధాకర్ చారి, మక్బూల్ పాల్గొన్నారు.

# నేటి నుండి పరమ పవిత్ర శ్రావణమాసం ప్రారంభం: విశిష్టత, ఆచారాలు



**చట్టం నిజామాబాద్ :** నేటి నుంచి అత్యంత పవిత్రమైన శ్రావణమాసం ప్రారంభమైంది. శివకేశవులకు అత్యంత ప్రీతిపాత్రమైన ఈ మాసం భక్తి పారవశ్యంతో, పండుగలతో కళకళలాడుతుంది. ఆధ్యాత్మిక చింతనతో పాటు ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే ఈ మాసం విశిష్టతను, ఇందులో పాటించే ఆచారాలను తెలుసుకుందాం

**శ్రావణమాసం: ఆధ్యాత్మికత, పండుగల మాసం**

శ్రావణమాసం హిందూ ధర్మంలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. వర్షరుతువులో వచ్చే ఈ మాసం శివుడికి, విష్ణువుకు, అలాగే లక్ష్మీదేవి, పార్వతీదేవి వంటి దేవతలకు అత్యంత ప్రీతికరమైనదిగా భావిస్తారు. ఈ మాసంలో చేసే పూజలు, వ్రతాలు విశేష ఫలితాలను ఇస్తాయని ప్రగాఢ నమ్మకం.

**శివారాధన**

శ్రావణమాసం శివుడికి అత్యంత పవిత్రమైనది. ఈ మాసంలో ప్రతి సోమవారం శివుడిని పూజించడం వల్ల కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిస్తారు. సోమవారాల్లో ఉపవాసం ఉండి శివలింగాన్ని బిల్వ పత్రాలతో పూజించి, శివ నామస్మరణ చేస్తే పాపాలు తొలగిపోయి పుణ్యం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

**విష్ణువుకు ప్రీతిపాత్రం**

శ్రావణ మాసంలో విష్ణుమూర్తి ఆరాధన కూడా ముఖ్యమైనది. ముఖ్యంగా శ్రావణ పౌర్ణమి నాడు రాఖీ పౌర్ణమి (రక్షా బంధన్) జరుపుకుంటారు. ఈ రోజున విష్ణువును పూజించడం ద్వారా అనుకున్న పనులు నిర్విఘ్నంగా జరుగుతాయని నమ్ముతారు.

**మహిళలకు ప్రత్యేక మాసం**

శ్రావణమాసం మహిళలకు ఎంతో విశిష్టమైనది. ఈ మాసంలో అనేక వ్రతాలు, పూజలు నిర్వహిస్తారు:

**వరలక్ష్మి వ్రతం:**

శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వివాహిత స్త్రీలు తమ కుటుంబ సౌభాగ్యం, భర్త ఆరోగ్యం, పిల్లల శ్రేయస్సు కోసం లక్ష్మీదేవిని పూజిస్తారు.

**నాగపంచమి:**

ఈ రోజున నాగుల విగ్రహాలకు పాలు పోసి పూజించడం వల్ల సర్ప దోషాలు తొలగిపోతాయని నమ్ముతారు.

**మంగళ గౌరీ వ్రతం:**

ఈ మాసంలో ప్రతి మంగళవారం మంగళ గౌరీ దేవిని పూజిస్తారు. ఇది వివాహిత స్త్రీలకు సౌభాగ్యాన్ని, దీర్ఘ సుమంగళి యోగాన్ని ప్రసాదిస్తుందని నమ్మకం.

**ప్రకృతి ఆరాధన**

శ్రావణమాసం వర్షరుతువులో వస్తుంది కాబట్టి, ప్రకృతి సజీవంగా, పచ్చగా ఉంటుంది. ఈ మాసంలో వృక్షాలను, నదులను పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యత ఇస్తారు. ఇది జీవరాశికి జలసంపద ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది.

**ముగింపు**

శ్రావణమాసం కేవలం పండుగలను జరుపుకోవడం కాదు, అది మనల్ని ఆధ్యాత్మికంగా, సామాజికంగా, పర్యావరణ పరంగా ఒక తాటిపైకి తెచ్చే మాసం. ఈ పవిత్ర మాసంలో భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, ధర్మబద్ధమైన జీవితాన్ని గడపడం ద్వారా శాంతి, సౌభాగ్యాలు లభిస్తాయని పెద్దలు చెబుతారు. ఈ శ్రావణమాసం అందరికీ శుభాలు చేకూర్చాలని ఆశిద్దాం.

## కరీంపేట భజన మండలికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో అరుదైన గుర్తింపు



**చట్టం శంకరపట్నం :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కళాభారతిలో బుధవారం జరిగిన ఆధ్యాత్మిక భజన కార్యక్రమంలో శంకరపట్నం మండలం, కరీంపేట గ్రామానికి చెందిన శ్రీ భక్తాంజనేయ భజన మండలి అరుదైన గుర్తింపును పొందింది. ఈ మండలి సభ్యులు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు.కళాభారతిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 50కి పైగా భజన మండలి గ్రూపుల నుండి 1044 మంది భక్తులు పాల్గొని, 10 గంటల పాటు నిర్విరామంగా భజన గీతాలు ఆలపించారు. ఈ అద్భుతమైన ప్రదర్శనకు గాను ఈ కార్యక్రమానికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ భక్తాంజనేయ భజన మండలి సభ్యుల పేర్లు కూడా ఈ రికార్డులో నమోదు అయ్యాయి. బుధవారం రాత్రి కళాభారతిలో జరిగిన కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్ నరెందర్ గౌడ్ సభ్యులకు పత్రాలను అందించారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కడంతో, భజన మండలి సభ్యులను గ్రామస్థులు, మండల ప్రముఖులు అభినందించారు .ఈ రికార్డులో స్థానం పొందిన ఇతర భజన మండళ్లలో కేశవపట్నం శ్రీ శివకేశవ భజన మండలి, ఎరడపల్లికి చెందిన శ్రీ రామానంద భజన మండలి, మరియు కన్నపూర్ శివరామకృష్ణ భజన మండలి సభ్యులు కూడా ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులలో ఆడెపు శ్రీనివాస్, సంబు శ్రీనివాస్, గంపల బాలారాజు, రాసమల్ల శ్రీనివాస్, మెడిశెల్మల శ్రీనివాస్, ఏగుర్ల సంపత్, మెరుగు రాజు, గోపి శ్రీనివాస్, సంబు తిరుపతి, వనపర్తి ప్రశాంత్, మంతెన శ్రీనివాస్, ఆరె వీరయ్య, బొజ్జ లింగ స్వామి, ఆడపు బాలరాజు, సంబు రవి, తీర్థాల మహేష్, ఎనుగుల భీరయ్య తదితరులు ఉన్నారు.

## బుగ్గారం జి.పి.లో రికార్డుల తనిఖీ



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం రికార్డుల తనిఖీ జరిగింది. ఈ తనిఖీల్లో మరింత దుర్వినియోగంతో పాటు అనేక అక్రమాలు బయట పడ్డాయని పిర్యాదుదారుడైన విడిసి వ్యవస్థాపక అధ్యక్షులు చుక్క గంగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు రికార్డుల పరిశీలకులు బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట విలేఖరులతో మాట్లాడారు. ఈ తనిఖీల్లో బయట పడ్డ దుర్వినియోగాన్ని, అక్రమాలను, అధికారుల, పాలకుల తప్పిదాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఇకనైనా అధికారులు సక్రమంగా స్పందించి చర్యలు చేపట్టక పోతే న్యాయస్థానాల దృష్టికి కూడా తీసుకెళ్ళి తగు న్యాయ పోరాటం చేస్తామన్నారు. ప్రజలు, యువకులు, విద్యావంతులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు ఏ ప్రభుత్వ కార్యాలయంలోనైనా అవినీతి, అక్రమాలు జరిగినా సమాచారం ఇవ్వాలని వారు కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి తగు న్యాయం కోసం చట్ట బద్ధంగా పోరాటం చేస్తామన్నారు. ఈ రికార్డుల తనిఖీలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (స్వచ్ఛంద సంస్థ) జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పం చిన్నా రెడ్డి, జిల్లా కార్యదర్శి పల్లికొండ అనిల్, రిటైర్డ్ టీచర్ చెట్ పల్లి రాజమల్లయ్య, విడిసి కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దనవేని రాగన్న తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక ఎన్నికలకు బిజెపి శ్రేణులు సిద్ధం కావాలి




**చట్టం శంకరపట్నం :** రాబోయే స్థానిక ఎన్నికలకు బిజెపి నాయకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.బిజెపి మండల ఎన్నికల ప్రభారి గుజ్జ శ్రీనివాస్ అన్నారు. గురువారం వివిఎస్ఆర్ గార్డెన్లో బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి స్థానిక ఎన్నికల మండల కార్యశాలలో ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామాల్లో వైకుంఠదామాలు, సెగ్రేషన్ షెడ్లు, నర్సరీల నిర్వహణ, గ్రామ పంచాయతీల నిర్వహణతో పాటు ఇటీవల గ్రామాలలో వేసిన సిసి రోడ్లు సైతం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నిర్మించారని, ఆయన అన్నారు. అనంతరం మండల అధ్యక్షుడు అనిల్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాబోయే స్థానిక ఎన్నికలకు బిజెపి నాయకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలు జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి,అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు జంగ జైపాల్, నాయకులు దొంగల రాములు,దాసారపు నరేందర్, మందాడి జగ్గారెడ్డి, కొయ్యడ అశోక్, వివిధ మండల మోర్చా అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై బీజేపీ ప్రెస్ కాన్ఫరెన్స్

**చట్టం మెదక్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బీసీ రిజర్వేషన్ వ్యవహారంపై బీజేపీ ఘాటు విమర్శలు చేసింది. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్లలో మతపరమైన అంగం దాగి ఉందని పేర్కొన్నాడు. మెదక్ బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీసీలకు రిజర్వేషన్లు పెంచుతున్నామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం నిజానికి ఓబీసీ ముస్లింలకు 10 శాతం కేటాయించి మతపరమైన ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ సామాజిక వర్గాన్ని మోసం చేస్తోందని విమర్శించాడు. గతంలో ముస్లింలకు ఉన్న 4 శాతం రిజర్వేషన్ ఇప్పుడు 10 శాతానికి పెరిగిందని, ఇది 150 శాతం పెరుగుదల అని పేర్కొన్నాడు. దీనివల్ల అసలు బీసీలకు వస్తున్న రిజర్వేషన్ వాటా 28 శాతం నుండి 32 శాతానికి మాత్రమే పెరిగిందని, ఇది కేవలం 15 శాతం పెరిగిందన్నాడు. ఇది బీసీలను మభ్యపెట్టే విధంగా ఉన్నదని, బీసీ వర్గాలు దీనిపై అప్రమత్తంగా ఉండాలని సూచించాడు. కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తూ, బీసీలకు రాష్ట్ర అధ్యక్ష పదవులు ఇచ్చామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ఇప్పటివరకు ఒక్క బీసీని ముఖ్యమంత్రి చేసిన దాఖలాలు లేవని ప్రశ్నించాడు. 42 శాతం బీసీ రిజర్వేషన్ నేపథ్యంలో కేబినెట్‌లో ఎంతమంది బీసీలు ఉన్నారనే విషయాన్ని ప్రజలు పరిశీలించాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఎంఎల్ఎన్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాగి రాములు, సుభాష్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్, గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రాముల నాయక్, జిల్లా నాయకులు రంజిత్ రెడ్డి, ప్రభాకర్, రాజేందర్, కల్కి నాగరాజు, సుంకోజు రాజు, మధు, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.




## అనుమానస్పద స్థితిలో ఒకరు మృతి



**చట్టం, బాసర :** బాసర మండల కేంద్రంలోని గురువారం బాసర లోని బస్టాండ్ సమీపాన వద్ద డ్రైనేజీ లొ అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి. చెందాడు. అనంతరం గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది. పోలీసులకు సమాచారాన్ని వివరించారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి గ్రామపంచాయతీ సిబ్బందితో డ్రైనేజీని పగలగొట్టి బయటకు మృతి చెందిన మృత దేహాన్ని తీసిన పారిశుధ్య కార్మికులు అనంతరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలీసులు... కుబీర్ మండలం సావ్లి గ్రామానికి చెందిన గంగ సముద్రవార్ ఎల్లప్ప గా గుర్తించిన పోలీసులు. గత 2 సంవత్సరాలుగా బాసర కు బ్రతుకు దెరువు కోసం వచ్చిన ఎల్లప్ప కుటుంబం..1స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్న బాసర పోలీసులు ఒక ప్రకటనలు పేర్కొన్నారు.

## అధ్వాన్నంగా మారిన జాతీయ రహదారి



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** హన్మకొండ నుండి భూపాల్ పట్నం వెళ్లే జాతీయ రహదారి గోతుల మయంగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి అన్నారు. ముఖ్యంగా దామెర మండలం ఓగ్లాపూర్ ముందు ఊరుగొండ దగ్గర భారీ గోతులు ఏర్పడి అనేక ప్రమాదాలు జరుగు తున్నాయని వర్షా కాలంలో గోతులలో నీరు నిల్వ ఉండి ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయని నిత్యం ఈ రహదారి గుండా వేలాది వాహనాలు వెళతాయని సంబంధిత అధికారులు రోడ్ మీద ఉన్న గుంతలు పూడ్చాలని సతీష్ రెడ్డి కోరారు. ఈ మేరకు రోడ్స్ రహదారుల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకుపోనున్నట్లు తెలిపారు.

## ఆర్జీయూకేటీ బాసరలో గ్లోబల్ కోటా విద్యార్థులకు కొనసాగుతున్న కౌన్సిలింగ్



**చట్టం బాసర :** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) బాసర మరియు మహబూబ్‌నగర్ కేంద్రాలలో గ్లోబల్ కోటా కింద విద్యార్థుల కౌన్సెలింగ్ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆర్జీయూకేటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ విద్యార్థులు, తల్లిదండ్రులతో ముఖాముఖీ మాట్లాడారు. గ్లోబల్ కోటా కింద ప్రవేశ విధానం, నియమ నిబంధనలు, ఫీజు నిర్మాణం, విద్యా విధానం, అందించబోయే కోర్సుల వివరాలు క్యాంపస్ వసతులపై ఆయన స్పష్టతనిచ్చారు.

## ప్రతి విద్యార్థి ఉత్తమమైన పౌరులుగా ఎదగాలి




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ సిద్దిపేట యొక్క వందన దీప ప్రజ్వలన చేసి ప్రారంభించిన టువంటి సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నిరంతరం దేశం కోసం పనిచేస్తున్నటువంటి ప్రధానమంత్రి మోడీ ని ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి కూడా ఉత్తమ పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ అధ్యక్షులు పెద్ది వైకుంఠం, ప్రధాన ఆచార్య మోతుకు నరేష్ కుమార్, బైరి శంకర్ ముదిరాజుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఆచార్యుల బృందం పాల్గొన్నారు.

## హరి హర వీర మల్లు సినిమా చుసిన కోరుట్ల జనసైనికులు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో విడుదలైన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు సినిమా వోద్నాల రామారావు మరియు కోరుట్ల నియోజకవర్గ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు మరియు జన సైనికులు కలసి సినిమా చూడడం జరిగింది. ఈ సినిమా చూసిన తర్వాత రామారావు మాట్లాడుతూ ఇలా అన్నారు సినిమా చాలా అత్యంత అద్భుతంగా మన చరిత్ర గురించి తీయడం జరిగింది. ఆ చరిత్ర మన తరానికి వచ్చే తరాలకు చాలా ఉపయోగపడుతుంది కావున ప్రతి కుటుంబం పిల్లలతో కలిసి ఈ సినిమా చూస్తే మన చరిత్ర తెలుసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుంది కాబట్టి ఈ సినిమా అందరూ చూడాలని కోరుకుంటున్నాం. ఈ సినిమా గురించి కొన్ని ముఖ్య విషయాలు పవన తనయుడై ప్రజల విధేయుడై మన తలరాతలు మార్చే తేజోమయుడై స్వరాజ్య పాలనతో రామ రాజ్య స్థాపకుడై, సనాతన ధర్మ పరిరక్షకుడై కలియుగపు పరశురాముడి వలె హరి హర వీరమల్లుగా వస్తున్న అభిమానుల ఆపద్బాంధవుడుతెలుగు చిత్రసీమనే చిరస్థాయిలో నిలిపిన మన సేనాని జనసేనాని. ఈ చిత్రం తెలుగు సినీ చరిత్రలో రికార్డులు తిరుగరాయలని మనస్పూర్తిగా కోరుకున్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ జన్మదిన వేడుకలు



**చట్టం నారాయణఖేడ్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం తడ్కల్ గ్రామంలో కేటిఆర్ జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచ కాల్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కోట లలిత ఆంజనేయులు, సోలంకర్ రాజ్ కుమార్, శ్యామ్ రావు పాటిల్, చాంద్ సాబ్, హమాద్ సాబ్, సాయగౌడ్, జ్ఞానేశ్వర్, కురుమ, దత్తు రావు, శ్రీ లక్ష్మి నరసింహ ప్రోపరేటర్ నరసింహ యాదవ్, గోర్ధన్ రెడ్డి, మలహరి రావ్, బాల్ రెడ్డి, సాయిలు, విజయరావు, ప్రకాష్, బంజ రమేష్, సాయి గొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు యువజన నాయకులు కేటిఆర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా డిపిఓ కు వినతి పత్రం అందజేత



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంతో పాటు జిల్లా పరిధిలోని మండలాల ఈ పంచాయతీ ఆపరేటర్లు శుక్రవారం నిర్మల్ జిల్లా డిపిఓ శ్రీనివాస్ కు ప్రత్యేక అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాలనలో పారదర్శకత జవాబుదారీతనంతో పాటు సేవలో వేగాన్ని పెంచాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పంచాయతీ ఆపరేటర్లను గ్రామంలో నియమించింది, గ్రామపంచాయతీలో విధులు నిర్వహించడానికి అవసరానికి అనుగుణంగా పంచాయతీ ఆపరేటర్లను 2014లో వీరిని నియమించింది. ఈ పంచాయతీ ఆపరేటర్లు గ్రామపంచాయతీకి సంబంధించిన ఎన్నో రకాల సేవలను అందిస్తున్నారు. అయితే గత మూడు నెలలుగా ఉంది నుండి తమ వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆందోళన పడుతున్నారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమ డిమాండ్ ను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లతో పాటు ఇప్పటికే జిల్లా రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర రాజధాని జిల్లా పరిషత్ కమిషనర్ కు ప్రత్యేక వినతి పత్రం అందజేయక వారి ఆదేశాల అనుసరం నిర్మల్ జిల్లా ఈ పంచాయతీ ఆపరేటర్లు కూడా పంచాయతీరాజ్ అధికారికి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.

## భీముని పాదం జలపాతం సందర్శన బంద్

**చట్టం మహబూబాబాద్ ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతానగరం భీముని పాదం జలపాతం సందర్శన గేటును భారీ వర్షాల కారణంగా పోలీస్ అధికారులు మూసివేశారు. భారీ వర్షాల కారణంగా జలపాతం సందర్శనకు పర్యాటకులను పోలీసులు అనుమతించడం లేదు. అధిక వర్షాల వల్ల వరద ఉద్ధృతి కారణంగా జలపాతం సందర్శనకు పర్యాటకులు రావొద్దని అధికారులు తెలిపారు.

## అంబాల ఎస్సీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ

**చట్టం, కమలాపూర్ :** కమలాపూర్ మండలం అంబాల గ్రామంలోని ఎస్సీ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గుండె బాబు విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు, బియ్యం, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. అదేవిధంగా వసతి గృహంలోని గదులను, పరిసర ప్రాంతాల పరిశుభ్రతను కూడా పరిశీలించారు. ఎంపీడీవో గుండె బాబు వసతి గృహం పరిసరాల పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు. మెనూను కచ్చితంగా పాటించాలని, విద్యార్థులకు వేడి వేడిగా, తాజాగా ఉండేలా చూడి చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆహార నాణ్యతను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని హాస్టల్ వార్డెన్ కు సూచించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి కట్టుబడి ఉన్నామని, ఈ దిశగా అందరూ కృషి చేయాలని సూచించారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా ఎంపీడీవో గుండె బాబు హాస్టల్ లోని వివిధ అంశాలను పరిశీలించి, మెరుగుపరచడానికి హాస్టల్ వార్డెన్ కు, అవసరమైన సూచనలను ఎంపీడీవో బాబు సూచించారు.

## టీబీ రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ

**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో టీబీ వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేకంగా పోషకాహార కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఫార్మసిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ చేపట్టింది. జిల్లాలో టీబీ చికిత్స పొందుతున్న 30 మంది రోగులకు నెలకు సరిపడా గుడ్లు, నూనె, బెల్లం, కందిపప్పు, పల్లీలు మరియు ఖర్జూర పండ్లతో కూడిన పోషకాహార కిట్ ను అందించారు. ఈ కిట్లు ఆరు నెలల పాటు ప్రతి నెల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తొలినెల సరుకులను రోగులకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, టీబీ రోగులు క్రమం తప్పకుండా మందులు వాడుతూ, వైద్యుల సూచనల మేరకు ఫాలోఅప్ తీసుకుంటూ, సరైన పోషకాహారం తీసుకుంటే వ్యాధి పూర్తిగా నయం అవుతుందన్నారు. గాలి ద్వారా, దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు తుంపర్ల ద్వారా వ్యాధి వ్యాప్తి చెందే అవకాశముందని, అందుకే రోగులు నోటికి చేతి రుమాలు అడ్డం పెట్టుకొని దగ్గడం తుమ్మడం చేయాలని సూచించారు. అలాగే చిన్నపిల్లలు మరియు ఇతర కుటుంబ సభ్యులకు వ్యాధి సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ నియంత్రణ అధికారి, డిప్యూటీ డీఎంహెచ్ఓ, ఫార్మసిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా నేరడిగొండ PHCలో పండ్ల పంపిణీ

**చట్టం నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ చేసిన యువ నాయకులు రాథోడ్ సురేందర్ ఆయనతో పాటు మండల కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం తహసిల్దార్‌కు మెమోరండం



**చట్టం నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండలంలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి యుఎస్‌పీసి ఆధ్వర్యంలో మొదటి దశ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్‌కు మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ అధ్యక్షుడు ఎంఎం రహీం, ప్రధాన కార్యదర్శి దౌర్య నాయక్, యుటిఎఫ్ అధ్యక్షుడు శివ కుమార్, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి రవికుమార్, టిపిటిఎఫ్ ఉపాధ్యక్షుడు సంతోష్, టిపిటిఎఫ్ డిస్టిక్ కౌన్సిలర్ వర ప్రకాష్, డిసి వెంకట్, టిపిటిఎఫ్ సీనియర్ నాయకుడు గణపతి, యుటిఎఫ్ నాయకుడు నాగయ్య, ఉపాధ్యాయులు కిషన్, ప్రవీణ్, పండరి, రమ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మంజూరైన సబ్ స్టేషన్ ల పనుల ప్రక్రియను వేగవంతం చేయండి

**చట్టం, భైంసా :** నియోజకవర్గంలో మూడు విద్యుత్ సబ్ స్టేషన్ లు మంజూరు కావడంతో పనుల ప్రక్రియను వేగవంతం చేయాలని విద్యుత్ శాఖ ఎస్. ఇ. సాలియ నాయక్ కు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు. గురువారం ఎమ్మెల్యే నివాసంలో ఎస్. ఇ. మర్యాదపూర్వక భేటీ అయిన సందర్భంగా పలు సమస్యలపై చర్చ జరిగింది. వర్షాలు కురుస్తున్న తరుణంలో విద్యుత్ సరాఫరా కు ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా వంగిన విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న విద్యుత్ తీగలు, మరమ్మత్తులు చేయాలన్నారు. ప్రజాని కానికి, మూగజీవాలకు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.. ఆయన వెంట భైంసా విద్యుత్ శాఖ డి. ఇ. శ్రీనివాస్ రెడ్డి, ఎ. డి. ఇ. ఆదిత్య పటేల్ తదితరులు ఉన్నారు.

## *ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 8 పోస్టుల మంజూరు*

**చట్టం, ముధోల్ :** ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు ఖాళీగా వున్న 8 అధ్యాపక పోస్టులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. కళాశాల లో 200 కు పైగా విద్యార్థుల సంఖ్య ఉండడం తో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని ఇటీవల ముధోల్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల తో కలిసి ఉన్నత విద్యామండలి చైర్మన్ బాల కృష్ణా రెడ్డి ని కలిశారు. అదే విధంగా ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ కార్యాలయం వినతి పత్రాలను అందించారు. దీంతో అధికారులు సానుకూలంగా స్పందించి 8 అధ్యాపక పోస్టులు మంజూరైనట్లు సమాచారం అందించారు.. ఈ సందర్భంగా ముధోల్ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం కృతజ్ఞతలు తెలిపారు.

## అప్పుల బాధ భరించ లేక ఒకరు మృతి

**చట్టం, లోకేశ్వరం :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం అప్పుల బాధతో మద్యానికి బానిసై ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన లోకేశ్వరం మండలంలోని మన్మథ్ గ్రామంలో చోటుచేసుకుంది ఎస్సై అశోక్, తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని మన్మథ్ గ్రామానికి చెందిన గందిరి భోజన్న, అనే వ్యక్తి వయసు 45 సంవత్సరాలు గత రెండు సంవత్సరాల క్రితం తన కూతురైన ప్రవళిక,పెళ్లి కి అప్పు చేశారు. పెళ్లికి తెచ్చిన అప్పు తీర్చలేక ఇటు కుటుంబ బాధ్యతలు మోయలేక మద్యం తాగుటకు బానిసై జీవితంపై విరక్తి చెంది ఈరోజు అనగా 23 7 2025 నాడు అతని భార్య గందిరి లక్ష్మి, పొలం పనులకు వెళ్లిన అనంతరం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారని అతని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై జి అశోక్ తెలిపారు.

## పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నదులు, వాగుల పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలకు సూచించారు. ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు సంబంధిత శాఖల అధికారులు 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండి తక్షణ పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాల వలన ఎక్కడైనా ప్రమాదం ఎదురైతే లేదా సాయం అవసరమైతే, నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 91005 77132 ను వెంటనే సంప్రదించాలని ప్రజలకు ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఝాన్సీ లింగాపూర్‌లో యువరైతు మృతి



**చట్టం రామాయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీ లింగాపూర్ గ్రామంలో ప్రొద్దున నిద్ర లేవగానే వ్యవసాయ పొలం చూసుకుంటానని పొలం వద్దకు వెళ్తానని ఇంట్లో చెప్పి వెళ్ళాడు అదే చివరి మాటలు, పొలం వద్దకు వెళ్లగానే పొలం గేట్ల వద్ద చూసుకుంటూ వెళ్తున్నాడు వెళ్లే సమయంలో కాలుజారి బోర్ల పడినాడు ఊపిరి తీసుకోక అలాగే బురదలో తల చొచ్చుకెళ్లి ఊపిరాడగా చనిపోయిందని గ్రామస్తులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి వెళ్ళగా పోస్ట్మార్టం నిమిత్తం హాస్పిటల్కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బాలరాజు తెలిపారు.

## తెలంగాణలో చేపట్టిన సర్వే దేశానికి ఆదర్శం కావాలి: ఖర్గే



**చట్టం మెదక్ ప్రతినిధి :** తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి మల్లికార్జున ఖర్గే కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు, తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్(X) లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమని నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని స్పష్టం చేశారు మల్లికార్జున ఖర్గే. దేశ జనాభాలో మెజార్టీ సంఖ్య అయినా. కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యాసంస్థల్లో వర్ణహీనత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో కూడా అన్యాయం జరుగుతోందని.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. 80 శాతం ఓబీసీ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.అలాగే 83 శాతం ఎస్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. ప్రజల ఒత్తిడికి లోనై కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపిందని.కానీ 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎందుకు తొలగించలేదని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు.

## కులాస్‌పూర్‌లో దొంగతనాలు



**చట్టం నిజామాబాద్:** మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కులాస్‌పూర్ గ్రామంలో జూలై 23న అర్ధరాత్రి 11 ఇళ్లలో జరిగిన దొంగతనం ఘటనపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య స్వయంగా ఘటనాస్థలిని సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజల ఆందోళనను అర్థం చేసుకుంటున్నామని ఈ సంఘటనను అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నామని తెలిపారు. ఈ దొంగతనాలపై అన్ని కోణాల్లో విచారణ జరిపించడానికి ప్రత్యేక సీసీఎస్ (క్రైమ్ కంట్రోల్ స్టేషన్) బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సీసీ కెమెరా ఫుటేజీలు, ఫోరెన్సిక్ ఆధారాలు, గూఢచార సమాచారాన్ని ఆధారంగా చేసుకుని త్వరితగతిన దోషులను పట్టుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలు భయపడవద్దని, వారి భద్రతకు తాము కట్టుబడి ఉన్నామని భరోసా ఇచ్చారు. ఏవైనా అనుమానాస్పద వ్యక్తులను గమనించినట్లయితే వెంటనే డయల్ 100 కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి, నిజామాబాద్ సౌత్ రూరల్ సీఐ ఎన్. సురేష్ కుమార్, మోపాల్ ఎస్సై జెడ్. సుస్మిత మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కేంద్రంలోని కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఫెర్టిలైజర్ షాపును కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నల రూపంలో అడిగి తెలుసుకున్నారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదిలో పదవ తరగతి విద్యార్థులను సబ్జెక్టు వారీగా సామర్థ్యాలను అడిగి తెలుసుకుని అన్ని సబ్జెక్ట్ లలో ముందంజలో ఉండాలని సూచించారు. ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తుందని విద్యార్థులు ఎవరు కూడా డ్రాప్ అవుట్ కాకుండా పాఠశాలకు పంపించి ఉపాధ్యాయులకు సహకరించాలని నేటి బాలలే రేపటి పౌరులు సమాజ నిర్మాతలుగా విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. విద్యార్థుల పఠనా సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల కు ప్రత్యేక తరగతులు నిర్వహించి ముందంజలో ఉండేలా ప్రోత్సహించాలని అన్నారు. వెల్దుర్తి మండలంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఎరువుల గోడౌను కలెక్టర్ పరిశీలించారు . మండల వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో ముఖాముఖి చేయడం జరుగుతుందని జిల్లాలో ఎక్కడా కూడా ఎరువులు కొరతలేదని, ధరలు పట్టిక పరిశీలించారు. ఆధార్ నమోదు చేయాలని, విధిగా కొనుగోలు చేసిన వారికి రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. ఎరువులు, విత్తనాలు కృత్రిమ కొరత సృష్టించినా, బ్లాక్ మార్కెట్ కు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రద్దీ ఉంటే స్లిప్పులు జారీ చేసి క్రమపద్ధతిలో ఎరువులు ఇవ్వాలని, ఎక్కువ సేపు రైతులు నిరీక్షించకుండా ఉండేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారానే సాధ్యం కలెక్టర్



**చట్టం మెదక్ ప్రతినిధి :** వెల్దుర్తి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి, బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. నాణ్యమైన వైద్య సేవలు, ఇందిరమ్మ ఇండ్ల సమర్థ పురోగతి, సంక్షేమ శాఖ వసతి గృహాల పనితీరుపై సుడిగాలి పర్యటన నిర్వహించారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటిస్తూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమర్థ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు సలహాలు అందిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని దానికి అనుగుణంగా జ్వరాలకు సంబంధించి మందులు అందుబాటులో ఉంచుకోవాలని, రోగులకు ఉత్తమ వైద్య సేవలు లక్ష్యంగా పనిచేయాలన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలిస్తూ త్వరితగతిన ఇల్లు నిర్మించుకోవాలని ప్రభుత్వం ద్వారా దశలవారీగా బిల్లు లబ్ధిదారుని అకౌంట్లో జమవుతుందని తెలిపారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాన్ని పరిశీలిస్తూ విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలని, కార్పొరేట్ స్థాయిలో అన్ని రకాల మౌలిక వసతులతో ప్రభుత్వం విద్యాసంక్షేమానికి విశేష కృషి చేస్తుందని మంచిగా చదువుకుని విద్యను అభ్యసించే పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాలుగు ఆశయాలు కావాలని సూచించిన ప్రముఖ గైనకాలజిస్ట్ దేవరశెట్టి జ్యోతి



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్‌పల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో టెన్త్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రముఖ గైనకాలజిస్ట్ దేవరశెట్టి జ్యోతి అభినందించారు. స్కూల్ ఫస్ట్ వాగ్దేవి, సెకండ్ హాసిని, థర్డ్ వర్షితలకి వరుసగా పది వేలు, ఏడువేల ఐదు వందలు, ఐదు వేల రూపాయల పారితోషికాన్ని అందజేశారు. అంతేకాకుండా, విద్యార్థుల ఉపయోగానికి ఉన్న టాయిలెట్ల అభివృద్ధికి రూ.25,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ — సమాజంలో ముందుకు వెళ్లాలంటే ప్రతి ఒక్కరికి నాలుగు ఆశయాలు ఉండాలనీ, చదువు నేర్పిన గురువులను ఎప్పటికీ మరవకూడదనీ సూచించారు. చదువులో రాణించినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని వివరించారు.

## ప్రాణం తీసిన లారీ డ్రైవర్ అజాగ్రత్త



**చట్టం రామాయంపేట :** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం గ్రామం కాగా కామారెడ్డి జిల్ల భిక్కనూరు మండలం తిమ్మాపురం గ్రామంలో బంధువు చనిపోగా అంత్యక్రియల కొరకు అన్న రాంరెడ్డి తమ్ముడు సత్తిరెడ్డిలతోపాటు వెంకటరెడ్డి తిరుగు ప్రయాణంలో నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో గల వల్లూరు గ్రామ సమీపంలో వెనుక నుండి అజాగ్రత్తగా నడిపి లారీ కారును ఢీకొనగా సత్తిరెడ్డి అక్కడికక్కడే తల పగిలి చనిపోయాడు. లారీ హెచ్ ఆర్ 61 ఎఫ్ 4764 గల లారీ ఆపకుండా అలాగే తీసుకెళ్లగా కొందరు వెంబడించి తూప్రాన్ సమీపంలో పట్టుకున్నారు. S I కుమారి శృతి నార్సింగి పీఎస్ లో క్రైమ్ నెంబర్ 90/2025 u/s105,281 సెక్షన్లు గా కేసు నమోదు చేసింది. రామాయంపేట సిఐ ఆసం వెంకట రాజా గౌడ్ డ్రైవర్ క్లీనర్ ఇద్దరినీ రిమాండ్ కు పంపిస్తున్నట్లు తెలిపారు.

## CSI చర్చి ని ప్రారంభించిన పోచారం



**చట్టం న్యూస్ మోస్రా వర్ని :** నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సత్యనారాయణపురంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన CSI చర్చిని ఈరోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యుడు పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కుల్కర్ణి సురేష్ బాబా, మండల మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక భక్తులు, గ్రామస్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ, భారతదేశం అనేక మతాల, కులాల సమాహారమైన దేశమని, మన సంప్రదాయాలను గౌరవించుకోవడమే కాకుండా ఇతరుల విశ్వాసాలను కూడా గౌరవించటం మానవత్వం అని అన్నారు. యేసు క్రీస్తు బోధనలు సమాజానికి శాంతి, ప్రేమను బోధిస్తూ మానవాళికి మార్గదర్శకాలుగా నిలుస్తాయన్నారు. ఎలాంటి ప్రకృతి విపత్తులు లేకుండా శాంతి, సామరస్యంతో సుఖంగా జీవించాలన్నదే యేసు బోధనల సారమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఆధ్యాత్మిక భావనలో మునిగిపోయారు.

## BC రిజర్వేషన్ల న్యాయోద్యమకారుడి చరిత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**చట్టం కథలాపూర్ :** భారత సామాజిక ప్రజాస్వామ్య రిజర్వేషన్ల పితామహుడిగా ప్రసిద్ధి చెందిన రాజర్షి సాహూ మహారాజ్‌కు నివాళులర్పించేలా ఉస్మానియా యూనివర్సిటీలో ఈ నెల 28న "BC రిజర్వేషన్ల న్యాయోద్యమకారుడి చరిత్ర" పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా BSFI జగిత్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎర్రోళ్ల వినీత్ మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల హక్కుల కోసం 1902లోనే 50% రిజర్వేషన్లు కల్పించిన గొప్ప నాయకుడు సాహూ మహారాజ్ అని గుర్తుచేశారు. అప్పట్లో కొల్హాపూర్ సంస్థానంలో పాఠశాలలు, వసతి గృహాలు, విద్యా సంస్థల ద్వారా విద్యా ఉద్యమానికి నాంది పలికిన మహానుభావుడని పేర్కొన్నారు. జూలై 26 నాటికి సాహూ మహారాజ్ 123వ జయంతి సందర్భంగా ఆయన సాధించిన సామాజిక న్యాయ విజయాలను గుర్తుచేసేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ నేపథ్యంలో BSFI నాయకులు జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో BSFI మండల నాయకులు శశిధర్, ఇతర సభ్యులు పాల్గొన్నారు. జిల్లాల వారీగా విద్యార్థులు, యువత పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని BSFI నాయకులు పిలుపునిచ్చారు.

## వాటర్ ట్యాంక్ లీకేజీతో కాలనీవాసులు ఇబ్బందులు

**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల మేట్ పల్లి పట్టణ వ్యవసాయ మార్కెట్లో నిర్మించిన వాటర్ ట్యాంక్ పైపుల లీకేజీ వలన గత పది రోజులు నుండి ఇందిరానగర్, సింగపూర్, చైతన్య నగర్, సాయిరాం కాలనీ, ఏకలవ్య నగర్ కాలనీలో పది రోజులు నుండి ఈ వాటర్ ట్యాంక్ పైపులు లీకేజీ వలన కాలనీలో వాటర్ సరిగా రాక కాలనీవాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారు వాటర్ ట్యాంక్ పైపులు పనులను త్వరి త్వరగా మరమ్మతులు చేసి కాలనీవాసులకు మిషన్ భగీరథ వాటర్ ను అందించాలని కోరుతూ మున్సిపల్ మేనేజర్ వెంకట లక్ష్మి మేడం గారికి వినతి పత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్, నీరటి రాజేందర్, కురుమ దేవయ్య పాల్గొన్నారు.

## తహసీల్దార్ కు యూఎస్పిసి ఉపాధ్యాయుల మెమరండం

**చట్టం మెదక్ ప్రతినిధి :** ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాసాయిపేట్ మండల టి పి టి ఎఫ్ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాసాయిపేట మండల తహసీల్దార్ జ్ఞాన జ్యోతి కి మెమోరండం అందజేశారు. అనంతరం షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం దశల వారి ఉద్యమం చేపడుతున్నట్లు చెప్పారు. అందులో భాగంగా గురువారం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఉపాధ్యాయుల అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి అని సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధించాలని GO MS నెంబర్ 25 ను సవరించాలి 5571 పీ ఎస్ హెచ్ ఎం పోస్టులను మంజూరు చెయ్యాలి అన్నారు. పి ఆర్ సి నీ వెంటనే అమలు చెయ్యాలి అలాగే బదిలీలు పదోన్నతులు చేపట్టాలి. అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ మాజీ అధ్యక్షులు మధుసూదన్, జిల్లా నాయకులు నరేందర్ రావు, ధర్మపురి, రాజేశ్వరరావు, అక్బర్ పాషా, మండల కార్యదర్శి రాజమణి, వాణి, wప్రియాంక పాల్గొన్నారు.

## పదోన్నతుల ఫైల్‌పై సంతకం పూర్తికాగానే షెడ్యూల్ విడుదల

**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** గత సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు ఈ వారంలోపే పూర్తి కానున్నాయి. పదోన్నతులకు సంబంధించిన ఫైల్ సీఎం వద్దకు చేరింది. సీఎం ఫైల్‌పై సంతకం చేసిన వెంటనే పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయనున్నారు. రాష్ట్ర స్థాయిలో అన్ని ఉపాధ్యాయ సంఘాలు బదిలీలు మరియు పదోన్నతుల కోసం నిరంతరంగా ప్రయత్నించినప్పటికీ, ప్రభుత్వం ఈ దశలో కేవలం పదోన్నతులకు మాత్రమే అనుమతి ఇచ్చింది. మల్టీజోన్ 1, మల్టీజోన్ 2లలో మొత్తం 700కిపైగా స్కూల్ అసిస్టెంట్లు పీజీ హెచ్‌ఎంలుగా పదోన్నతులు పొందనున్నారు. అలాగే, ఎస్జీటీ క్యాడర్ నుంచి స్కూల్ అసిస్టెంట్‌గా, స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ నుంచి పీజీ హెచ్‌ఎంగా పదోన్నతులు కొనసాగుతాయి. నిజామాబాద్ జిల్లాలో సుమారు 45 మంది స్కూల్ అసిస్టెంట్లు పీజీ హెచ్‌ఎం పదోన్నతులు పొందనున్నారు. పీఆర్టీయు తెలంగాణ జిల్లా అధ్యక్షుడు కృపాల్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం, పదోన్నతులు పొందబోయే ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేశారు.

## లీగల్ సర్వీస్ అథారిటీ కరపత్ర ఆవిష్కరణ

**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండల కేంద్రసంలోని గురువారం పోలీస్ స్టేషన్లో లీగల్ సర్వీస్ అథారిటీ కరపత్రాలను ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి లింగంపేట ఎస్సై దీపక్ కుమార్ చేత ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కుటుంబ తగాదాలు సీనియర్ సిటిజన్ సమస్యలు చైల్డ్ మ్యారేజి చైల్డ్ ప్రొటెక్షన్ ఫోక్సు డ్రగ్స్ అవేర్నెస్ కల్పించాలని ఇతర తగాదాలను లీగల్ సెల్ అథారిటీ ద్వారా పరిష్కరించవచ్చన్నారు. ఉచిత న్యాయ సలహాల కోసం 15100 కు ఫోన్ చేసి సలహాలు పొందవచ్చు అన్నారు, ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డిని, లింగంపేట్ సాయి దీపక్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో (DLSA.). డిఎ rల్ఎస్ ఆధ్వర్యంలో PLV. పార లీగల్ వాలంటర్ యాదగిరి గౌడ్ లింగమయ్య మదర్ పాష, మోహన్ రెడ్డి, రామకృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి బతుకమ్మ చెరువులో ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**చట్టం /ఎడపల్లి ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో గల బతుకమ్మ చెరువులో సాయల్ల.మల్లయ్య అనే వ్యక్తి 23.07.2025 వ తేదీన సాయంత్రం 5:30 గం,ల సమయంలో తమ పశువులను వెతకడానికి బతుకమ్మ చెరువులోకి దిగి వెతికే ప్రయత్నంలో గల్లంతయ్యాడని సాయల మల్లయ్య కొడుకు సాయిల. చంద్రశేఖర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. అయితే పోలీసులు రంగంలోకి దిగి అక్కడ వెతకగా ఆరోజు రాత్రి ఆయన ఆచూకీ తెలియకపోవడంతో. పోలీసులు మరునాడు ఉదయం అక్కడ గాలించగా సాయిల మల్లయ్య శవం ఉదయం 7 గంటల ప్రాంతంలో కనిపెట్టడం జరిగింది. అయితే సాయిల మల్లయ్య పశువులను వెతికే ప్రయత్నంలో చెరువులో మునిగి చనిపోయి ఉంటాడని, ఎడిపల్లి పోలీసులు తెలిపారు. సాయల మల్లయ్య కొడుకు సాయిల చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని, పంచనామా జరిపి బోధనలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కి పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగింది.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com